




# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 06-07-2024 సంపుటి : 06 సంచిక : 290 పేజీలు : 8 వెల : రూ 3-00




# తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ

హైదరాబాద్‌జులై 5 ): రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు రేవంత్‌రెడ్డి ప్రజా భవన్ వేదికగా సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు కూడా సమావేశం కాబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇద్దరు సీఎంల భేటీలో ఏ అంశాలపై చర్చ సాగనుందనేది ఆసక్తికరంగా మారింది. సీఎంల భేటీకి ప్రగతి భవన్‌లో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై వీరిద్దరూ భేటీ కావటం ఇదే తొలిసారి. ప్రధానంగా షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. విద్యుత్తు సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశముంది. దాదాపు రూ. 24 వేల కోట్లు ఏపీ ప్రభుత్వం తెలంగాణకు చెల్లించాల్సి ఉంది. కానీ.. రూ. 7 వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఏపీ ప్రభుత్వం పట్టుబడుతోంది. విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. మార్చి నెలలో సీఎం చొరవతో ఢిల్లీలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైన విషయం తెలిసిందే. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి పడిన చిక్కుముడి కూడా వీడిపోయిందిఇప్పటి వరకు విభజన వివాదాలపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావే శాలు జరిగాయి. షెడ్యూల్ 9లో ఉన్న మొత్తం 91 సంస్థలు ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబీడే కమిటీని వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంతరాలేమీ లేవని స్పష్టం చేసింది. మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని సమాచారం. పదో షెడ్యూలులో ఉన్న 142 సంస్థల్లో తెలుగు అకాడమి, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి.వీటితో పాటు పలు అంశాల మీద సీఎంలు చర్చించే అవకాశాలు ఉన్నాయి. కాగా ఈ భేటీలో రెండు రాష్ట్రాల సీఎంలతో పాటు.. ఇంకా ఎవరెవరు పాల్గొంటారు.. అజెండా ఏంటి అనేదానిపై మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.


## ప్రజాప్రతినిధి అంటే సేవకుడని నిరూపిస్తున్న మంత్రి నారా లోకేష్

### ప్రజాదర్బార్ తో సరికొత్త సాంప్రదాయానికి యువనేత నాంది 12వ రోజు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నపాలు



అమరావతిజులై 5 ఃప్రజాప్రతినిధి అంటే సేవకుడని నిరూపిస్తూ కష్టాల్లో ఉన్న ప్రజలకు నేనున్నానని భరోసా నిస్తున్నారు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రినారాలోకేష్. తొలుత మంగళగిరి ప్రజలకోస మని మొదలు పెట్టిన ప్రజాదర్బార్ కు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వినతులు వెల్లువెత్తుతున్నాయి. కేవలం వినతిపత్రాలు తీసుకోవడంతోనే తమ బాధ్యత తీరినట్లుగా భావించకుండా సంబంధిత వినతిపత్రాలను ఆయా శాఖలకు పంపి పరిష్కరించేందుకకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. దీంతో లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు వెళితే తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజలకు బలమైన నమ్మకం ఏర్పడింది. ఉండవల్లినివాసంలో12వ రోజు కొనసాగిన "ప్రజాదర్బార్"కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివచ్చారు. యువనేతను నేరుగా కలిసి తమ కష్టాలు ఏకరవు పెట్టారు. పెన్షన్ ల కోసం వృద్ధులు, వికలాంగులు,మహిళలు,ఉద్యోగాలకోసంయువత, సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చారు.

## ఏపీలో కులగణన స్థానంలో నైపుణ్య గణన : సీఎం చంద్రబాబు



అమరావతిజులై 5(): ఆంధ్రప్రదేశ్‌లో కులగణన స్థానంలో నైపుణ్య గణన చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రెండు రోజుల పాటు ఢిల్లీ పర్యటన లో ఉన్న ఆయన శుక్రవారం అక్కడి మీడియాతో మాట్లాడారు. నైపుణ్య గణనకు త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తామని, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తామని అన్నారు. పీపీపీ నమూనా స్థానంలో పీ-4 విధానం తెస్తామని పేర్కొన్నారు. మళ్లీ జగన్ వస్తే ఎలా అని అన్ని వర్గాలూ అనుమానం వ్యక్తం చేస్తున్నాయని, ఇక డెవిల్‌ను నియంత్రించాం.. ఇకపై ఎవరికీ ఇబ్బంది ఉండదని తెలిపారు. దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్పక హాజరవుతానని బాబు వివరించారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయని, నదుల అనుసంధానంతో అద్భుతాలు సాధించవచ్చని తెలిపారు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వవచ్చని వెల్లడించారు. తాము కేంద్రం నుంచి ఎలాంటి పదవులూ ఆశించలేదని అన్నారు. వాజ్‌పేయి ప్రభుత్వంలోనూ పదవులు ఆశించలేదని, వాజ్‌పేయీ కోరినా తీసుకోలేదని తెలిపారు. ఎన్డీఏలో ఉన్నందున అప్పుడు స్పీకర్ పదవి తీసుకున్నామని, ఇప్పుడు కూడా ఎన్డీఏ ఇచ్చిన రెండు మంత్రి పదవులే తీసుకున్నామని తెలిపారు.

### జగన్ కు నితీష్ అస్త్రం



వివరాలు..7లో

## భారీగా పెరగనున్న జనరల్ కోచ్‌లు : రైల్వే మంత్రి

న్యూఢిల్లీజులై 5 ప్రత్యేక డ్రైవ్ కింద 2500 జనరల్ (ట్రైన్) కోచ్‌ల తయారీ చేపట్టామని, మరో 10,000 జనరల్ కోచ్‌లకు ఆమోదం లభించిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ వేసవిలో భారీ రద్దీ, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రైల్వేలు 10000 పైగా ప్రత్యేక రైళ్లను నడిపాయని మంత్రి తెలిపారు. రైల్వేల సేవలు, భద్రత, పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు తాము కసరత్తు సాగిస్తున్నామని చెప్పారు. 50 అమృత్ భారత్ ట్రైన్ల తయారీ ప్రారంభమైందని, 150 అమృత్ భారత్ ట్రైన్ల తయారీ ప్రక్రియ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని వివరించారు.




గతఏడాది5300 కిలోమీ టర్ల నూతన ట్రాక్‌లు జోడించామని చెప్పారు. ఈ ఏడాది కూడా 800 కిలోమీటర్ల పైగా ట్రాక్‌లను జోడిస్తామని తెలిపారు. కవచ్‌ను అమలు చేసే ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని మంత్రి వెల్లడించారు. కాగా అహ్మదాబాద్-ముంబయి మధ్య 2026 నాటికి దేశంలోనే తొలి బుల్లెట్ రైలు సర్వీసు అందుబాటు లోకి వస్తుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఇటీవల రైజింగ్ భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న దేశ తొలి బుల్లెట్ రైలు సిద్ధంగా ఉంటుందని చెప్పారు. అహ్మదాబాద్-ముంబయి హైస్పీడ్ రైలు ప్రాజెక్టు నిర్మాణం పొడవు 508 కిలోమీటర్లు గా ఉంది. 2028లో పూర్తిస్థాయి విస్తరణ పూర్తవుతుందని మంత్రి పేర్కొన్నారు.

## హత్రాస్‌లో రాహుల్ గాంధీ.. బాధిత కుటుంబాలకు పరామర్శ



లక్నో:జులై 5 ) ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ దుర్ఘటనలో మృతిచెందినవారి కుటుంబాలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతామని తెలిపారు. ఈ నెల 2న హత్రాస్ జిల్లాలోని పూల్‌రాయ్ గ్రామంలో నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 121 మంది మరణించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం హత్రాస్‌లో పర్యటించిన రాహుల్.. బాధిత కుటుంబాలను ఓదార్చారు. అలీఘర్‌లోని పిల్ఖానాలో ఛోటే లాల్ భార్య మంజు, ఛోటే లాల్ కుమారుడు పంకజ్, ప్రేమవతి, ప్రమాదంలో మరణించిన విజయ్ సింగ్ భార్య శాంతి దేవి కుటుంబాలను కలుసుకున్నారు. వారిని పరామర్శించారు.కాగా, భోలే బాబా అనే పేరుతో ప్రాచుర్యం పొందిన ఓ ఆధ్యాత్మికవేత్త హత్రాస్ జిల్లాలోని ఫూల్‌రాయ్ గ్రామంలో మంగళవారం 'సత్సంగ్' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు, అనుచరులు హాజరయ్యారు. వారిని ఉద్దేవించి భోలే బాబా తన ప్రవచనాన్ని ఇచ్చారు. కార్యక్రమం పూర్తవుతుండగా ఒక్కసారిగా పెనుగులాట చోటుచేసుకుంది. అనేక మంది కింద పడిపోయారు. ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు పరుగులు తీశారు. ఈ క్రమంలో కింద పడ్డ వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఊపిరి అందక ఆర్తనాదాలు చేస్తూ చాలామంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఇక, ఈ ఘటనపై యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ న్యాయ విచారణకు ఆదేశించారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు మరోసారి తీవ్ర నిరాశ



ఢిల్లీ: జులై 5 ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు (ఓఒఅ ఐజీలతిబిష్ట్రజీ) మరోసారి నిరాశ ఎదురైంది. ఆమె జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు రౌస్ అవెన్యూ కోర్ట్ పొడగించింది. నేటితో కవిత జ్యూడిషల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. కాగా ఏప్రిల్ 11న ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు.కాగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలులో ప్రశ్నించిన అనంతరం సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కవిత అరెస్ట్‌ను అధికారికంగా సీబీఐ ప్రకటించి, కోర్టుకు కూడా సమాచారం ఇచ్చింది. దీంతో ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే కవిత మరోసారి అరెస్టయినట్టయింది. అటు ఈడీ.. ఇటు సీబీఐ అరెస్ట్ నేపథ్యంలో కవిత చాలా కాలంగా జైలులోనే ఉన్నారు. బెయిల్ కోసం ఆమె చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి.కాగా కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గరవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో క్రియాశీలక నాయకురాలైన కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక కీలక నేతల జంపింగ్‌లతో బీఆర్ఎస్ సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ గూటికి చేరారు.

## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై విచారణ..

### సీబీఐకి హైకోర్టు నోటీసులు



న్యూఢిల్లీ:జులై 5 ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టులో ఊరట దక్కలేదు. మద్యం కుంభకోణానికి సంబంధించి సీబీఐ మోపిన అవినీతి కేసులో సీఎం దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈరోజు ఢిల్లీ హైకోర్టు విచారణ జరిపింది. ఈ మేరకు సీబీఐకి నోటీసులు (అఃఎ) జారీ చేసింది. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను జులై 17కు వాయిదా వేసింది.మద్యం పాలసీ కేసులో మార్చిలో ఆయనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో ఇప్పటికే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను జూన్ 26న సీబీఐ అరెస్టు చేసింది. అదే నెల 20న ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఈడీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడంతో మధ్యంతర స్టే విధించింది. మధ్యంతర స్టేను సవాల్ చేయగా.. హైకోర్టు తోసిపుచ్చింది. ఇక జూన్ 29న కేజ్రీవాల్‌ను సీబీఐ కస్టడీలోకి తీసుకున్నది. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.మరోవైపు మద్యం కుంభకోణంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు విధించిన జ్యుడీషియల్ కస్టడీని ట్రయల్ కోర్టు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ నెల 12 వరకూ పొడిగించింది. తీహార్ జైలులో ఉన్న ఆయనను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా స్పెషల్ జడ్జి కావేరీ బవేజా సమక్షంలో బుధవారం హాజరుపరిచారు. ఆయన జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 12 వరకు పొడిగిస్తూ జడ్జి ఆదేశాలిచ్చారు.

# సంపాదకీయం


శనివారం 06-07-2024

## కరిగిపోతున్న హిమాలయాలు.... పొంచి ఉన్న ముప్పు

హిమాలయాలు. లక్షల ఏళ్ల క్రితం మొదలైన ఒక మహా నిర్మాణం. ఈ నిర్మాణం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆ నిర్మాణం జరుగుతోంది కాబట్టే ఏడాదికో సెంటీమీటర్ పెరుగుతూ పోతోంది. దీంతో పాటే ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నాయి. హిమాలయాలు పెరుగుతుంటే ప్రమాదం లేదు గానీ.. అక్కడున్న మంచు కరిగితేనే యమ డేంజర్. ఆ ప్రమాదం వెనకున్న ముప్పును అంచనా వేయడం కూడా కష్టమే.మరో 75 ఏళ్లలో.. అంటే 2100 సంవత్సరం నాటికి హిమాలయాలపై ఉన్న మంచు 75 శాతం కరిగిపోతుందని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే.. భారీ జల ప్రళయమే వస్తుంది. ఆ మంచు కాస్తా పూర్తిగా కరిగిపోతే.. అప్పుడిక జలప్రళయాలు కాదు.. నదులే ఉనికి కోల్పోతాయి. గంగ, యమున, బ్రహ్మపుత్ర, సింధు నదులు భారతదేశంలోని 40 శాతం మందికి నీటిని అందిస్తున్నాయి. ఈ నదుల నీరే.. తాగునీటి అవసరాలకు, పంటలు పండించడానికి, పరిశ్రమలకు ఉపయోగపడుతున్నాయి. సో, హిమాలయాల్లోని మంచు మొత్తం కరిగిపోతే ఉత్తర భారతదేశమే ఉండదు. అంతకంటే ముందు మరో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మంచు కరుగుతున్న కారణంగా సముద్రమట్టాలు కూడా పెరుగుతాయి. ఇవి దేశంలోని తీరప్రాంతాలను సముద్రంలో కలిపేసుకునే ప్రమాదముంది.హిమాలయాలు కరుగుతున్నాయంటే.. మిగిలిన చోట్ల కూడా అదే పరిస్థితి ఉంటుంది. సో, దీవులు మునిగిపోతాయి. ఆ తరువాత తీరప్రాంతాలన్నీ శాశ్వతంగా జలసమాధి అవుతాయి. ఇప్పటికే, హిమాలయాల్లో సరస్సులు పెరుగుతున్నాయి. ఎక్కడైనా సరస్సులు పెరిగితే సంతోషిస్తారు. కాని, అదే పని హిమాలయాల్లో జరిగితే మాత్రం భయపడతారు. అవన్నీ కట్టలు తెంచుకుని విరుచుకుపడేది జనావాసాలపైనే. 2000 నుంచి 2020 మధ్య 1.7 గిగా టన్నుల మంచు కరిగిపోయిందని లెక్కవేశారు. అంటే అటుఇటుగా రెండు లక్షల కోట్ల కిలోల మంచు.హిమాలయాల్లోని మంచు కరిగిపోతే.. అక్కడ జీవవైవిధ్యం దెబ్బ తింటుంది. అక్కడి వాతావరణం కారణంగా ఎంతో విలువైన ఆయుర్వేద మూలికలు పెరుగుతున్నాయి. అవన్నీ మాయం అవుతాయి. చలి ప్రాంతంలో జీవించే జంతువులన్నీ అలాంటి ప్రాంతం కోసం వెతుక్కుంటూ వెళ్లే క్రమంలో అంతరించిపోతాయి కూడా.సాధారణంగా హిమాలయాల వంటి ప్రదేశాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కశాతం పెరగడమే ప్రమాదం. వాతావరణం అల్లకల్లోలంగా మారుతుంది. అలాంటిది రెండు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగింది. దీనికి కారణం ఆధ్యాత్మికత పేరుతో పెరుగుతున్న పర్యాటకం. అక్కడికి వెళ్లే వారికి సౌకర్యాలు కావాల్సి వచ్చింది. రోడ్లు, సొరంగాలు, బిల్డింగులు, బ్రిడ్జిలు ఎడాపెడా కట్టేశారు. నిర్మాణాలకు, నిర్వహణకు కరెంట్ కావాల్సి వచ్చింది. అంతే, అక్కడే భారీ జలవిద్యుత్ కేంద్రాలు నిర్మించారు. ఎక్కడైనా సరే.. నిర్మాణాలు జరిగితే ఆటోమేటిక్‌గా ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. దీనికితోడు అక్కడి వాతావరణం కాలుష్యమయం అవుతోంది. అక్కడ పడేసే చెత్త అంతాఇంతా కాదు. అమర్‌నాథ్ యాత్ర జరిగితే.. ఆ ఏడాది కనీసం వెయ్యి టన్నుల చెత్త తయారవుతోంది. భక్తులే ఇలా ఉంటే పర్యాటకులు ఇంకెలా ఉంటారు. అందుకే ఎవరెస్ట్‌కు మరో పేరు ఉంది. 2004 నుంచి 2020 మధ్య హిమాలయాల్లో 840 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక పెద్ద మైదాన ప్రాంతం ఏర్పడింది. 2004 ముందు వరకు ఆ మైదాన ప్రాంతమంతా దట్టమైన మంచుతో కప్పబడి ఉండేది. సో, 2100 సంవత్సరం నాటికి హిమాలయాల్లోని 75 శాతం మంచు కరిగిపోతుందనే చెప్పాలి. టిబెట్‌లో ఏర్పడిన సింధు నది వల్ల పాకిస్తాన్ ఏకంగా 90 శాతం ఆహార ఉత్పత్తులను తయారు చేసుకోగలుగుతోంది. రేప్పొద్దున సింధు నది అన్నదే లేకపోతే.. పాకిస్తాన్ కూడా లేనట్టే. అందుకే పాకిస్తాన్ ఇప్పుడు టెన్షన్ పడుతోంది. నిజానికి హిమాలయాల వల్ల 8 దేశాలు లాభం పొందుతున్నాయి. సో.. వీటి సంరక్షణ బాధ్యత అన్ని దేశాలది అని మర్చిపోకూడదు. కానీ పాకిస్తాన్ ఈ విషయంలో ఇంకొంచెం ఎక్కువగా శ్రద్ధ చూపాలి. లేదంటే దానికి డేంజర్ బెల్స్ మోగుతున్నట్టే.హిమాలయాల్లో మంచు కింద ఏముందో తెలీదు గానీ.. ధ్రువ ప్రాంతాల్లో సూక్ష్మక్రిములు, బ్యాక్టీరియా పెద్దమొత్తంలో ఉండొచ్చని చెబుతున్నారు. మంచు కరిగి, ఆ వాతావరణానికి డీకంపోజ్ అయితే.. అదే ఉష్ణోగ్రతలను మరింత పెంచుతుంది. ఇక్కడ మరో ప్రమాదం కూడా ఉంది. వందల ఏళ్లుగా మంచుకింద కప్పబడి ఉన్న వైరస్‌లు మళ్లీ ప్రాణం పోసుకుంటాయట. అదే జరిగితే.. కొత్తకొత్త వైరస్‌లు మనిషిపై దండెత్తే అవకాశం ఉంది. ఒకవేళ ఆ ప్రమాదం ధ్రువప్రాంతాల్లో కాకుండా హిమాలయాల్లోనే జరిగితే..? ఇప్పటికైతే అలాంటి ప్రమాదం ఉందని ఎవరూ చెప్పలేదు. కాని, ఎవరూ చెప్పనంత మాత్రాన, ఇప్పటి వరకు కనుక్కోనంత మాత్రాన అక్కడ ఆ ప్రమాదం లేదని చెప్పలేం. సో, హిమాలయాల్లో మంచు కరగడం ఈ విధంగా కూడా ప్రమాదకరమే అని చెప్పాలి. అందుకే ప్రభుత్వాలు ఇప్పటికైనా హిమాలయాల పరిరక్షణకు నడుం బిగించాలి. హిమాలయాల రక్షణకు కార్యాచరణ ప్రణాళికను తక్షణమే అమలు చేయాలి. అప్పుడే ముప్పు నుంచి కొంతైనా తప్పించుకోగలం. చిన్న గ్లేసియర్స్ కరిగితేనే ఇంత ప్రమాదం జరిగితే.. హిందూకుష్ ప్రాంతంలో ఏకంగా 54 వేల గ్లేసియర్లు ఉన్నాయి. ఇవన్నీ దాదాపు 60 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి. అవన్నీ కరిగితే.. జరగబోయే ప్రళయం ఊహకైనా అందుతుందా? అసలు ఆ ప్రమాదం దిశగా ఎవరైనా ఆలోచించారా?ఒకప్పుడు హిమాలయాల్లో చాలా తక్కువ ఎత్తులోనే మంచు కనిపించేది. 1976లో హిమాలయాలకు వెళ్లినప్పుడు.. 4వేల 900 మీటర్ల ఎత్తు చేరే సరికే మంచు రేఖ కనిపించేది. 2006లో వెళ్లినప్పుడు 5వేల 200 మీటర్లకు వెళ్తే గానీ మంచు కనిపించలేదు. అంటే, మంచు ఉంటుందో అంత పెద్ద మంచు ఫలక కరిగిపోయిందట అంటార్కిటికా ధ్రువ ప్రాంతంలో. ఆ నీరంతా ఏమైపోతుంది?

# మీ సేవలో అంతా దోపిడీయే

హైదరాబాద్, జూలై 5, అక్కడ ఎడాపెడా కులం, ఆదాయ సర్టిఫికెట్లు బహిరంగంగా దొరుకుతాయి. లంచం ఇస్తే చాలు కులం మారిపోతుంది. ముడుపులు చెల్లిస్తే చాలు ఆదాయం తగ్గించి సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు. సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువైపోయి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల ఎమ్మార్వో ఆఫీసు అక్రమార్కులకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. రాంగ్ రూట్ లో సర్టిఫికెట్లు క్రియేట్ చేస్తూ భారీ స్కామ్ కు పాల్పడ్డారు. ఎవరికీ అనుమానం రాకుండా ఎస్ టీ పీ ఆపరేటర్-2 పేరుతో లాగిన్ అయి మూడు వేర్వేరు ఫోన్ నెంబర్లతో భారీ ఎత్తున అక్రమార్జనకు పాల్పడ్డారు. ఎమ్మార్వో లాగిన్ ఐడీ నుంచి ఆయన సంతకాల వరకూ ఈ టెక్నాలజీని విచ్చలవిడిగా వాడుకున్నారు.ఇప్పటిదాకా సుమారు వెయ్యికి పైగా స్థానికేతరులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేశారని సమాచారం. . ఫీజ్ రియంబర్స్మెంట్ , స్కాలర్ షిప్, ప్రభుత్వ పథకాలకు అడ్డదారిలో సర్టిఫికేట్లు మంజూరు చేయడమే వీరి ప్రత్యేకత. కొంతమంది నిందితులు ఓ గ్యాంగ్ గా ఏర్పడి హైదరాబాద్ లోని పలు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేయిస్తూ అక్రమార్జనలకు పాల్పడుతున్నారు. అర్జీదారులు లేకుండానే సర్టిఫికెట్లు విడుదల చేయడం..సంబంధిత సర్టిఫికెట్లను సీక్రెట్ గా ఇంటికే పంపించడం వంటి వ్యవహారాలు చేస్తున్నారు. ఇందుకు గాను దరఖాస్తుదారులనుంచి అడ్డగోలుగా దండుకున్నారు. సదరు ఈ గ్యాంగ్ కొంత మంది బ్రోకర్లను మీ సేవా సెంటర్ల వద్ద కాపుగాయించి సర్టిఫికెట్లు కావలసిన వారికి ఒక్కో దానికి ఇంత చొప్పున వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో సర్టిఫికెట్ వాల్యూను బట్టి రూ.50 వేల నుంచి 5 లక్షల దాకా వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది.అయితే ఈ వ్యవహారం అంతా వీఆర్‌వో, డీటీ, ఆర్ ఐ వంటి అధికారుల ప్రమేయం లేకుండానే గుట్టచప్పుడు కాకుండా నడిపిస్తున్నారు. రెండేళ్లుగా ఈ వ్యవహారాన్ని ఇష్టారాజ్యంగా నడిపిస్తున్నా




పట్టించుకున్న నాధుడే లేడు. ఇప్పటిదాకా వెయ్యికి పైగా సర్టిఫికెట్లు జారీ చేసి భారీగా సొమ్ములు అందిపుచ్చుకున్నట్లు తెలిసింది. ఇక తహశీల్దార్ కు సంబంధించి డిజిటల్ కీ సంతకంతో వందల సంఖ్యలో అనునిత్యం సర్టిఫికెట్లు క్రియేట్ చేస్తూ అందినకాడికి సొమ్ము చేసుకున్నారు.రంగారెడ్డి జిల్లా మైనార్టీ కార్యాలయం నుంచి మండల కార్యాలయానికి ఈ అక్రమాలపై ఆకాశ రామన్న ఉత్తరం రావడంతో స్వయంగా అధికారులు రంగంలోకి దిగారు. భారీ స్కామ్ నిజమేనని గుర్తించారు. దీనితో నిందితుల గుట్టు రట్టయింది. తీగలాగితే డొంక కదిలిన చందంగా రెండేళ్లుగా అడ్డూ అదుపూ లేకుండా నిందితులు జరిపిన స్కామ్ వ్యవహారాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. అయితే ఈ నిందితుల వద్దకు వచ్చిన వారంతా ఇతర ప్రాంతాలకు చెందిన వారు కావడం గమనార్హం. మీ సేవా కేంద్రాలలో కుప్పలుగా అప్లికేషన్లు పడివుండటంతో పరిశీలనకు వచ్చిన ఎమ్మార్వో కార్యాలయ అధికారులు ఒక్కసారిగా ఖంగు తిన్నారు. తమ ప్రమేయం లేకుండానే ఇవన్నీ జరుగుతున్నాయా అని ఉలిక్కిపడ్డ అధికారులు జరిగిన భారీ స్కామ్ పై మంచాల పరిధిలోని పోలీస్ స్టేషన్లో రంగారెడ్డి ఎమ్మార్వో ఫిర్యాదు చేశారు. ఈ భారీ స్కామ్ కు పాల్పడ్డ కంప్యూటర్ ఆపరేటర్ ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సాయంతో ఈ అక్రమాలకు పాల్పడ్డాడని తేలడంతో వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిద్దరిపై 420, 409 సెక్షన్ల కింద కేసులు నమోదుచేశారు పోలీసులు. కాగా వీరి వెనక ఇంకా ఎవరెవరు ఉన్నారో? వారి పాత్ర ఏమిటో కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు మాత్రం ఈ విషయం బయటకు తెలిస్తే తమ ఉద్యోగాలు ఎక్కడ పోతాయో అని భయపడుతున్నట్లు తెలుస్తోంది.రంగారెడ్డి ఎమ్మార్వో పరిధిలోని మీ సేవలో జరిగిన అక్రమాలు మాదిరిగా రాష్ట్రంలో ఇంకా ఎక్కడెక్కడ మీ సేవా సెంటర్లలో ఇలాంటివి జరుగుతున్నాయో అని ఎంక్వైరీ చేస్తున్నారు. లోతుగా వెళితే మరిన్ని మీ సేవ అక్రమాలు బయటకొచ్చే అవకాశం ఉంది.

## బీసీలకు రిజర్వేషన్లు 54 శాతం పెంచాలి

బీసీలకు జూలై 5, (న్యూస్ పల్స్) :రిజర్వేషన్లు 54 శాతం పెంచాలనిజాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య కోరారు.స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లను జనాభా ప్రకారనీ 54% పెంచాలని, రాజ్యాంగాన్ని సవరించాలని, కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ జాతీయ బిసి సంక్షేమ సంగం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య కలిసి నీరడి భూపేష్ సాగర్ మరియు రాజ్ కుమార్ నీల వెంకటేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తదితరులు చర్చలో పాల్గొనడనీ జరిగింది .

## అనతి కాలంలోనే ఆదర్శ పాలన అందించాం-కెసిఆర్

గజ్వేల్జూలై 5, (న్యూస్ పల్స్) :దేశంలో రైతు రాజ్యం తెచ్చుకోవాలని భారాసతో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. ఖమ్మం, మహబూబాబాద్,



వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చిన వారినుద్దేశించి ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే ఆదర్శంగా పాలన అందించిందని. విద్యుత్, సాగు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో భారాస ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్ర వంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారని తెలిపారు. కేసీఆర్ పాలన లేకపోవడం వల్ల తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతో పాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని భారాస అధినేత వివరించారు. భారాస ఓటమితో రైతురాజ్యాన్ని అందించగల కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని బాధపడ్డారని తెలిపారు.

## మా గోడు పట్టించుకోండి

### భద్రాచలం విలీన గ్రామాల నేతలు

హైదరాబాద్ జూలై 5, (న్యూస్ పల్స్) :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఏపీలో విలీనమైన గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని స్థానిక నేతలు, ప్రజలు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ఈ మేరకు భద్రాచలం విలీన గ్రామాల నేతలు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఎటపాక, గుండాల, పురుషోత్తమపట్నం, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలోనే విలీనం చేయాలని వారు మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 6వ తేదీన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ నేపథ్యంలో విలీన ప్రతిపాదనను వారి ముందు పెట్టాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశానని, మరోసారి సీఎం దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక సమస్యలపై మంత్రికి విలీన గ్రామాల ప్రజలు వివరించారు.భద్రాచలం,చర్ల ప్రధాన రహదారిలో ఆంధ్రప్రదేశ్ పరిధిలోని ఎటపాక ఆర్ అండ్ బీ రోడ్డు దుస్థితిని ఆయనకు వివరించారు. రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందని, ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే స్పందించిన మంత్రి ఏపీ ఆర్ అండ్ బీ సీఈతో ఫోన్‌లో మాట్లాడారు. మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని అధికారిని కోరారు. విలీన గ్రామాల రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా చూడాలని మంత్రిని నేతలు కోరగా.. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి సూచించారు.

## హైకమాండ్ దగ్గర పలుకుబడి తగ్గిందా....

హైదరాబాద్, జూలై 5, (న్యూస్ పల్స్) : తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సంక్షోభం, ఆధిపత్య పోరు కనిపించకుండా భారీగా ఉందని కేబినెట్ విస్తరణ ఆగిపోవడం.. పీసీసీ చీఫ్ పదవి పై ఓ అంచనాకు రాలేకపోవడం వల్ల అర్థం చేసుకోవచ్చని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్ని భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అనుకున్నారు. ప్రాంతాలు, వర్గాలు సమీకరణాల్ని రెడీ చేసుకుని ఐదుగురి పేర్లతో హైకమాండ్ వద్దకు వెళ్లారు. ఒక స్థానాన్ని ఖాళీగా ఉంచారని అనుకున్నారు. అయితే రేవంత్ కు పోటీగా మరో ఇద్దరు సీనియర్ మంత్రులు.. కేబినెట్‌లో ఫలానా వాళ్లకు చోటు కల్పించాలంటూ.. చెరో జాబితా సమర్పించారని తెలుస్తోంది. దీంతో హైకమాండ్ అన్ని పేర్లను పక్కన పెట్టింది. ఏకాభిప్రాయం వస్తుందేమోనని హైకమాండ్ చర్చలు జరిపినప్పటికీ రాకపోవడంతో పక్కన పెట్టేశారు. లోక్ సభ ఎన్నికల్లో ఆశావహులతో గట్టిగా పని చేయించడానికి వాటిని తాయిలాలుగా చూపించాలని ఆరు ఖాళీలు ఉంచారు. కానీ ఇప్పుడా పధవుల భర్తి అంత తేలికగా అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఎందుకంటే ఒక్క రేవంత్ చాయిస్సే కాదు. హైకమాండ్ అనుమతి కూడా ఉండాలి. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న మొత్తం ఆరు స్థానాల్లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డి నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, దానం నాగేందర్, యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా నుంచి ఒక్క మల్ రెడ్డి మాత్రమే గెలిచారు. తనకు చాన్సివ్వాల్సిందేనని ఆయన పట్టుబడుతున్నారు. ఎంపీగా ఓడిపోతే మంత్రి పదవి ఆఫర్ తో దానం నాగేందర్ పార్టీలో చేరారు. మరో వైపు దామోదర రాజనర్సింహ.. రెండు పేర్లు ప్రకటించేశారు. సీతక్కకు డిప్యూటీ సీఎం ఇస్తారని చెప్పుకొచ్చారు. దీంతో కాంగ్రెస్ లో అలజడి రేగింది. ఇక నామినేటెడ్ పోస్టుల వ్యవహారం తేలడం లేదు. ఎన్నికలకు ముందు కొంత మందికి నామినేటెడ్ పోస్టులు ప్రకటించారు. ఇప్పటికీ జీవో రిలీజ్ చేయలేదు. వాటికే అధికారిక హోదా ఇవ్వకపోతే కొత్తవి ఎప్పుడు భర్తీ చేస్తారోనని కాంగ్రెస్ క్యాడర్ టెన్షన్ పడుతోంది. అధికారంలోకి వచ్చి నెలలు గడిచిపోతున్నాయి కానీ.. కష్టపడిన దానికి ఫలం మాత్రం దక్కడం లేదని ద్వితీయ శ్రేణి నేతలు ఫీలవుతున్నారు. పీసీసీ చీఫ్ పోస్టుతో పాటు మంత్రి పదవుల భర్తీని కూడా కొంతకాలం ఆపాలని హైకమాండ్ నిర్ణయంచడంతో రేవంత్ రెడ్డి ఇక పాలనపై దృష్టి పెట్టనున్నారు. ఈ నెలలో ఆయన పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టాల్సి ఉంది. అందులో రుణమాఫీకి నిధులతో పాటు అనేక పథకాలు అమలు చేస్తామని నమ్మకం కలిగించే విధంగా నిధులు కేటాయించాల్సి ఉంది. ముందు ఈ గండాన్ని గట్టెక్కాలని పాలనను దారిలో పెట్టుకోవాలని హైకమాండ్ సూచనలను పాటించేందుకు రేవంత్ రెడీ అయ్యారు. అంతిమంగా రేవంత్ రెడ్డి అనుకున్న విధంగా కాంగ్రెస్ పార్టీపై పూర్తి స్థాయిలో పట్టు సాధించలేకపోయారని అందుకే.. ఆయన జాబితాలను కాంగ్రెస్ పక్కన పెట్టి సీనియర్ నేతల మాటలకు విలువ ఇస్తోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామం సీనియర్లకు మరింత ఉత్సాహం ఇస్తోందని అనుకోవచ్చు.

## 66 సెల్ ఫోన్ల రికవరీ

సిద్దిపేట, జూలై 5, (న్యూస్ పల్స్)గత కొన్ని రోజుల నుండి పడిపోయిన దొంగలించబడిన 66 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అనురాధ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్, డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.20-ఏప్రిల్- 2023 నుండి 920 సెల్ ఫోన్లు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. వరకు జిల్లాలో సీఈఐఆర్ పోర్టల్ 2560 మంది సెల్ఫోన్ పోయినట్లు నమోదు చేసుకున్నారు. అందులో నుండి 920 సెల్ ఫోన్లు రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది. మిగతా ఫోన్లు కూడా త్వరలో ట్రేస్ ఔట్ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరుగుతుంది.సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా. ఎక్కడైనా పోగొట్టుకున్నా. ఎవరైనా దొంగిలించినా ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే సీఈఐఆర్, సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్, సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కమిషనర్ తెలిపారు.సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి.కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి, లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్ , స్టోలెన్ అనే లింకై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు , ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా. పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. ఏ కంపెనీ మొబైల్ అయినా సీఈఐఆర్ విధానం 24 గంటల్లోపు ఫోన్ పని చేయకుండా చేస్తుంది. సెల్ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అక్ ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేసి. ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఆర్థిక అవసరాల కోసం 8,274 వేల ఎకరాలు

విజయవాడ, జూలై 5,ఏపీ సీఎం చంద్రబాబు అమరావతిని ప్రాధాన్యత ప్రాజెక్టుగా తీసుకున్నారు. అధికారంలోకి రాగానే రాజధానిపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. రాజధాని ప్రాంతంలో పర్యటిం చారు. తాజాగా శ్వేత పత్రం సైతం విడుదల చేశారు. ఇప్పటివరకు రాజధానిలో చేపట్టిన నిర్మాణాలు, ఖర్చులు, వాటి స్థితిగతుల గురించి వివరించారు. ఎన్ని కష్టాలు వచ్చినా అమరావతిపై బలంగా ముందుకు వెళ్తామని సంకేతాలు ఇచ్చారు. అదే సమయంలో ఆర్థిక అవసరాల కోసం అమరావతిలో కేటాయించిన భూముల వివరాలను సైతం స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుక్షణం అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. విద్యుత్ వెలుగులు వచ్చాయి. అమరావతికి దగ్గరగానే చంద్రబాబు ఈ రాష్ట్రానికి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతి రాజధానిశరవేగంగానిర్మాణం జరుపుకుంటుందని సంకేతాలు ఇచ్చారు. ఇప్పుడు అందుకు తగ్గట్టుగా కార్యాచరణ ప్రారంభించారు. 2014లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకివచ్చింది.చంద్రబాబు సీఎం అయ్యారు.అందరిఆమోదంతో అమరావతిని రాజధాని గా ప్రకటించారు.దాదాపు 53,748 ఎకరాల భూమినిరైతులనుంచి సమీకరించారు.అయితే ఇలాసేకరించిన భూమిలో8,274 ఎక రాలను ఆర్థిక అవసరాల కోసం వినియోగించనున్నట్లు ప్రభుత్వం శ్వేత పత్రంలో పేర్కొంది. పూలింగ్ సమయంలో ఇక్కడ భూమి నుంచి వచ్చే ఆదాయం ద్వారా రాజధాని నిర్మించుకోవచ్చు ని 2019కి ముం దే చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానికి సేకరించిన భూముల్లో కనీసం 8 వేల ఎకరాలు మిగులుగా ఉంటుందని నాడు పేర్కొన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన శ్వేత పత్రంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. మొత్తం సేకరించిన భూమి లో రోడ్లు ఇతర సదుపాయాల కో సం 27,885 ఎకరాలు, రైతులకు ప్లాట్లు తిరిగి ఇచ్చేందుకు 11826 ఎకరాలు, ఇతర అవసరాల కోసం 14,037 ఎకరాలు కేటాయించి న ట్లు తెలిపారు. అయితే ఇతర అవ సరాలు ఏమిటనేది శ్వేత పత్రంలో ప్రస్తావించలేదు.అయితే పక్కా ప్రణాళికలో భాగంగానే అమరా వతిలో మిగులు భూమిని 8274 ఎకరాలనుఉంచిన ట్లు తెలుస్తోంది.

## పేదల ముసుగులో అస్మదీయులకు ఇంటి స్థలాల కేటాయింపు

బద్వేలు మాజీ ముఖ్య మంత్రి అప్పట్లో జగనన్న 90రోజులు కార్యక్రమం ద్వారా సామాన్యులకు లబ్ధిచేకూరు సంగతి దేవుడెరుగు కానీ, అధికార పార్టీ నేతలకే అధిక లబ్ధి చేకూరుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటి స్థలాలు కేటాయించాలని వందలాది మంది పేదలుపెట్టుకున్న అర్జీలకు అతీగతి లేదని, అధికార పార్టీ నేతలు కోరిందేతడవుగా అధికారులు ఆగమేఘాల మీద నేతల బినామీలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా సిద్దమ్మతల్లి గుడి సమీపంలో ఇంటి పట్టాలు మంజూ రైన వైనం చర్చ నీయాంశంగా మారింది. గోపవరం గ్రామ రెవి న్యూ పరిధిలోని సర్వే నెంబర్ 515-1లొ అధికార పార్టీకి చెందిన ఓరాష్ట్రకోర్పొరేషన్డైరెక్టర్, గోపవరంమం డలపరిధిలోని ఓ ప్రముఖ శైవ క్షేత్రపాలక మండలి ఛైర్మన్ తోపాటు,ఓ ఉన్నతాధికారి నివాసం ఉంటున్నఇంట ి యజమా నివీరు ముగ్గురు, పలుకుబడి చేయాలనే సమున్నతాశ నేతలు వినియోగించు కుని తమ బినామీల పేర్లపై డికెటీలు పొందడం పై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

# టార్గెట్... వైసీపీ సీనియర్ నేతలు

విజయవాడ, జూలై 5, తెలుగుదేశం పార్టీ గెలిచిన మరుక్షణం వైఎస్ఆర్‌సీపీ నేతలకు కౌంట్ డౌన్ స్టార్ట్ అవుతుందని ఎన్నికలకు ముందు టీడీపీ నేతలు గర్జించేవారు. నారా లోకేష్ అయితే రెడ్ బుక్ చూపించి ఎవర్నీ వదిలే ప్రసక్తే లేదని చెప్పేవారు. ఇలా చెప్పినందుకు ఆయనపై సీఐడీ కేసు కూడా నమోదు చేసింది. ఆయనను అరెస్టు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోర్టును కూడా కోరింది. ఇక ఇతర నేతలు, ద్వితీయ శ్రేణి నేతల ఆవేశం గురించి చెప్పాల్సిన పని లేదు. కూటమికి మెజార్టీ వచ్చిన మరుక్షణం విరుచుకుపడతారని అనుకున్నారు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చి నెల రోజులు గడుస్తున్నా పెద్దగా ఏమీ జరగలేదు. గ్రామ స్థాయిలో జరిగే చిన్న చిన్న గొడవలే బయటపడుతున్నాయి. నిజంగా టీడీపీ టార్గెట్ చేసుకున్న ఏ ఒక్క నేత కూడా ఇబ్బంది పడలేదు. కొడాలి నాని దగ్గర్నుంచి రోజా వరకూ అందరూ నింపాదిగానే రాజకీయాలు చేసుకుంటున్నారు. అందుకే టీడీపీ కార్యకర్తల్లో రెడ్ బుక్ ఏమియందన్న ప్రశ్న వస్తోంది. కానీ అంతర్గతంగా మాత్రం వైసీపీ ముఖ్య నేతలందర్నీ చట్టబద్ధంగా ఫిక్స్ చేసేందుకు క్రమబద్ధంగా ప్రక్రియ పూర్తి చేస్తున్నారన్న సమాచారం మాత్రం మెల్లగా బయటకు వస్తోంది. ఏపీలో ఎన్నికల కౌంటింగ్ జరిగిన తర్వాత రోజు నుంచే కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయక ముందే ఏపీ బేవరెజెస్ కార్పొరేషన్ మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకున్న అధికారి వాసుదేవరెడ్డి ఇంట్లో సోదాలు ప్రారంభించారు. ఆయన తనను అరెస్టు చేస్తారేమోనన్న భయంతో హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఊరట దక్కలేదు. కానీ సీఐడీ అధికారులు వాసుదేవరెడ్డిని అరెస్టు చేయలేదు. కానీ సోదాలు మాత్రం కొనసాగిస్తున్నారు. ఆయనపై రికార్డుల తస్కరణ కేసు పెట్టారు. ఈ విషయంలో వాసుదేవరెడ్డి ఏపీ ప్రభుత్వం టార్గెట్ కాదు. ఆయన ఇచ్చింది తీసుకుని పై వాళ్ల చెప్పినట్లుగా చేశారు. ఆ పైవాళ్లనే సీఐడీ టార్గెట్ చేసింది. అందుకే మొత్తం గుట్టు రట్టు చేస్తున్నారు. విషయం బయటకు రాకుండా అసలు ఏం జరిగిందో లెక్కలతో సహా వెలుగులోకి తెస్తున్నారు. ఇప్పటికే మద్యం విషయంలో జరిగిన భారీ స్కాం విషయంలో అన్ని ఆధారాలను సేకరించారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. జగన్ అధికారంలోకి రావడంతోనే పాలసీ మార్చేశారు. ప్రభుత్వ దుకాణాలు పెట్టారు. అందులో వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే విచిత్రమైన బ్రాండ్లే అమ్మారు. అదీ కూడా నగదుకే అమ్మారు. ఈ వ్యవహారంలో అసలు గూడుపుఠాణి

## అంతా చట్టబద్ధమే

మొత్తంబయటకు వచ్చేసిందని అంటున్నారు.అలాగే ఇసుక వ్యవహారంలో కూడా సంచనలనాత్మక స్కాం ఉందని అంటున్నారు. ఇసుక పేరుతో ప్రభుత్వానికి పెద్దగా ఆదాయం రాకుండానే .. ప్రైవేటు కంపెనీలు ఇసుకను దోపిడీ చేసేలా అనుమతి ఇచ్చారు. వారు కూడా పూర్తిగా నగదు లావాదేవీలే నిర్వహించారు. ఈ మూలాలన్ని నేరుగా జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉన్నాయని టీడీపీ నేతలు చెబుతున్నారు. హడావుడి చేయకుండా ఆధారాల సేకరణ పూర్తి చేయగానే కేసులు నమోదవడం ఖాయమని చెబుతున్నారు. గనుల మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వాకాలపై టీడీపీ పూర్తి సమాచారం సేకరించింది. గనుల సీవరేజీ దగ్గర నుంచి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వేసుకోవడం వరకూ చాలా అక్రమాలు వెలుగులోకి వచ్చాయని చెబుతున్నారు. గనుల శాఖలో అంతా ప్రైవేటు ఉద్యోగులే ఐదేళ్లు చక్రం తిప్పారని అంటున్నారు. టీడీపీ నేతల గనుల్ని లాక్కుని వైసీపీ నేతలకు అప్పగించడం కోసం.. తప్పుడు నివేదికలు ఇచ్చి వందల కోట్ల జరిమానాలు విధించిన రికార్డు ఉంది. అలాగే నేపాల్‌లో పట్టుబడిన ఎర్రంచదనం పెద్దిరెడ్డికి చెందినదని తేలిందని పర్యావరణ మంత్రి పవన్ కల్యాణ్ నేరుగా వెల్లడించారు. ఇది సంచలనం అయింది. ఎర్రచందనం స్మగ్లింగ్ విషయంలో పెద్దిరెడ్డి పేరు నేరుగా డిప్యూటీ సీఎం పవన్ చెప్పినా.. ఆయన వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదంటనే వారు నిజంగా ఇరుక్కుపోయారన్న క్లారిటీ వచ్చిందని టీడీపీ నేతలంటున్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తాను మంత్రి పదవిలో ఉండి టీడీపీని తీవ్ర స్థాయిలో టార్గెట్ చేశారు. కుప్పం మున్సిపాలిటీలో టీడీపీని అనుచిత పద్దతుల్లో ఓడించారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం, హిందూపురంలో వందల కోట్లు ఖర్చు చేసి టీడీపీని ఓడించడానికి ప్రయత్నించారని అంటున్నారు. అలాగే టీడీపీ నేతలపై కేసులు పెట్టడం.. వేధించడం.. చంద్రబాబుపై రాళ్ల దాడిలోనూ ఆయన కుట్ర ఉందని అనుమానిస్తున్నారు. అందుకే పక్కాగా చట్ట బద్ధంగా కేసుల వల రెడీ అయిందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.సీనియర్ మంత్రిగా జగన్ ప్రభుత్వం లో చక్రం తిప్పిన బొత్స సత్యనారాయణ .. బదిలీలకు లంచం తీసుకున్నారన్న దగ్గర నుంచి విద్యాకానుక కిట్ల వరకూ అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రోజా తిరుమల దర్శన టిక్కెట్ల దందా దగ్గర నుంచి రుషికొండ ప్యాలెస్ వరకూ అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తాజాగా పులివెందులలో అసలు ఏ మాత్రం విలువ చేయని వైసీపీ నేత భవనాన్ని పన్నెండున్నర కోట్లు పెట్టి కొన్నారన్న ఆరోపణ దుమారం రేపుతోంది. ఇక ఆడుదాం ఆంధ్రా పేరుతో వంద కోట్ల స్కాం చేశారని ఇప్పటికే ఫిర్యాదులు విచారణాధికారుల వద్దకు వెళ్లాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నేతలు, కార్యాలయాలపై జరిగిన దాడులకు లెక్కే లేదు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై 2021లో దాడి జరిగితే కేసులు పెట్టలేదు. ఇప్పుడు పోలీసులు రంగంలోకి ?గారు. అప్పటి సీసీ పుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ కేసులో ఐదుగుర్ని అరెస్ట్ చేశారు. నిందితులను పట్టుకోవడంతోపాటు దాడికి పురిగొల్పిన నేతలపైనా చర్యలకు సిద్ధమవుతోంది ప్రభుత్వం. నిందితుల్లో ఎక్కువ మంది మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, విజయవాడ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాశ్ అనుచరులు ఉన్నారు. ఈ దాడి వెనకు సూత్రధారులు వాళ్లేనని ..నిందితుల ద్వారా చెప్పించే అవకాశాలు ఉన్నాయి. నిందితులను పట్టుకోవడంతోపాటు ఈ ముగ్గురిపైనా ఏమైనా చర్యలు తీసుకుంటారా? అన్న టెన్షన్ వైసీపీలో కనిపిస్తోంది. ఇక కాకినాడలో ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్ హత్య కేసును ప్రభుత్వం పునర్విచారించాలని భావిస్తోంది. ఈ కేసులో అనంతబాబుతోపాటు మరికొందరి ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ పెద్దలు. అదేవిధంగా విశాఖలో డాక్టర్ సుధాకర్ కేసును మళ్లీ ఓపెన్ చేస్తున్నారు. సుధాకర్ ఎపిసోడ్‌లో భూ సంబంధ వ్యవహారాలు ఉన్నాయనే సమాచారం ప్రభుత్వానికి చేరడంతో అంతర్గత విచారణ ముమ్మరంగా సాగుతోంది. గత ప్రభుత్వంలో నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఇదే సమయంలో ప్రజాధనం తిరిగి వసూలు చేసేలా ప్రత్యేక చట్టంచేయాలని ఆ లేఖలో సూచించారు. గనుల లీజులు, ఇసుక తవ్వకాలు,మైనింగ్ వ్యవహారాల్లోనూ ఎవరెవరి పాత్ర ఉందని తెలుసుకునేం దుకు ప్రభుత్వంప్రత్యేక బృందాన్ని నియమించింది. రాయలసీమకు చెందిన ముఖ్య నేతలుగనులలీజుల్లో అవినీతికి పాల్పడ్డారని ప్రభుత్వం వద్ద పక్కా సమాచారం ఉన్నట్లు చెబుతున్నారు. రెడ్ బుక్ పేరుతో బెదిరింపులు కాకుండా.. నేరుగా ప్రజాస్వామ్య బద్ధంగా వైసీపీ నేతల అక్రమాలను ప్రజల ముందు పెట్టి.. తర్వాత కేసులు పెట్టి .. మట్టి తన చేతికి అంటకుండా టీడీపీ అసలు ప్లాన్ అమలు చేస్తోందని నెల రోజుల పరిణామాలను బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి .

# జగన్ కు నితీష్ అస్త్రం



ఒంగోలు, జూలై 5, వైఎస్ జగన్ కి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత పరిస్థితులు తలకిందులయ్యాయి. 151 సీట్ల నుంచి ఒక్కసారిగా 11 సీట్లకు పడిపోవడంతోపాటు వైసీపీ అధినేత జగన్ తీవ్ర నిరాశలో మునిగిపోయారు. అసెంబ్లీలో కేవలం 11 సీట్లే రావడంతో ప్రతిపక్ష హోదా కల్పించమని అర్థించవలసి వచ్చింది. అది కూడా తనను ద్వేషిస్తున్నాడు, తన చావునే కోరుకున్నాడని చెప్పుకునే అయ్యన్నపాత్రుడుకి లేఖ రాయడం జగన్‌కు ఇబ్బందికరంగా మారింది. అయినా ప్రతిపక్ష హోదా వస్తుందన్న నమ్మకం లేదు. మొన్నటిదాకా సిద్ధం సభల్లో నేను అభిమన్యుణ్ణి కాదు అర్జునుడిని అని జగన్ చెప్పుకున్నప్పటికీ ఎన్నికల్లో ఘన విజయం తర్వాత చంద్రబాబు తన వ్యూహాలతో జగన్‌ని పద్మవ్యూహంలోకి నెట్టేశారన్న సైటైర్లు వినిపిస్తున్నారు. ఆ విధంగా నువ్వు అర్జునుడివి కాదు.. అభిమన్యుడివే అని చంద్రబాబు చెప్పకనే చెప్పారు. టీడీపీకి 16 మంది ఎంపీలుంటే, నాక్కూడా రాజ్యసభ 11, లోక్‌సభలో 4 కలిపి 15 మంది ఎంపీలున్నారని జగన్ పైకి చెప్పుకుంటున్నప్పటికీ బీజేపీ నుంచి ఆశించిన మద్ధతు మాత్రం లభించడం లేదు. ఎన్డీఏలో టీడీపీ భాగస్వామిగా ఉన్నా, జగన్ మాత్రం స్పీకర్ ఎన్నికల్లో బీజేపీకే తన మద్ధతు ప్రకటించారు. ఇన్ని చేసినా జగన్ కోరుకున్న జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కేంద్రం కల్పించలేదు.బీహార్ సీఎం నితీశ్ కుమార్ రూపంలో ఆయనకు ఒకదారి దొరికింది. బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని నితీశ్ డిమాండ్ చేయడంతో జగన్‌కి వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్టయింది. టీడీపీని ఎదుర్కోవడానికి సరైన సమయంలో సరైన అస్త్రం దొరికినట్టయింది వైసీపీకి. ఏపీకి సంబంధించి పోలవరం, ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి అంశాల్లో ఎలాంటి ప్రకటన చేయకపోయినా బీజేపీతో జట్టు కట్టిన చంద్రబాబు, భారీ విజయం తర్వాత కన్వినియంట్‌గా డిమాండ్‌లు పక్కనపెట్టేసి అమరావతి మీద పూర్తిగా ఫోకస్ చేస్తాడని అందరూ అనుకున్నారు. కానీ నితీశ్ కుమార్ బీహార్ కు ప్రత్యేక హోదా డిమాండ్ చేయడంతో బాబు కూడా ఇరుకునపడినట్టయింది.తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాన్ బెనర్జీ వాషింగ్ పౌడర్ నిర్మా స్కీమ్‌లో భాగంగా ఎన్డీఏలో చేర్చుకుని చంద్రబాబుపై కేసులని మాఫీ చేశారని బీజేపీపై చేసిన ఆరోపణలు సభలో ఉన్న టీడీపీ ఎంపీలను ఇరకాటంలో పడేశాయి. ఎన్డీఏలో భాగస్వామిగా ఉండి కూడా ప్రత్యేక హోదా అడగడం లేదని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చంద్రబాబును దోషిగా నిలబెట్టేందుకు జగన్ వ్యూహరచన చేసే అవకాశం లేకపోలేదు. నితీశ్ చేసిన పని బాబుని ఇరకాటంలోకి నెట్టేసింది. ప్రస్తుతం ఉన్న ఆర్థిక సంక్షోభంతో పాటు తనపై ఉన్న కేసుల నేపథ్యంలో చంద్రబాబు సైతం గట్టిగా ప్రశ్నించలేడు. ఇది రాజకీయంగా చంద్రబాబుకి గడ్డు పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉం?. చూడబోతుంటే రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయం మొత్తం ప్రత్యేక హోదా చుట్టూనే తిరుగుతుందని అను?కోవచ్చు.

# 3 ఎకరాల్లో పవన్ ఇల్లు

కాకినాడ, జూలై 5, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో సొంతంగా ఇల్లు కట్టేందుకు సన్నాహాలు ప్రారంభించారు. స్థానికంగా స్థలం కూడా కొనుగోలు చేశారు. బుధవారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తయింది.పిఠాపురం మండలంలోని భోగాపురం, ఇల్లింద్రాడ రెవిన్యూ పరిధిలో 1.44 ఎకరాలు, మరో బిట్ లో 2.08 ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్ పూర్తయింది. పవన్ పేరిట కొనుగోలు చేశారు.పవన్ పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ప్రకటించినప్పుడు నాన్ లోకల్ గా ముద్ర వేసేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే. అప్పట్లో వైసీపీ నేతలు పవన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎక్కడో సినిమాలు చేసుకునే పవన్ ను గెలిపిస్తారా? స్థానికంగా ఉండే వంగా గీతను గెలిపిస్తారా? అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ పిఠాపురం నియోజకవర్గ ప్రజలు మాత్రం ఆ ప్రచారాన్ని నమ్మలేదు. పవన్ ను తమ మనిషిగా భావించి ఆదరించారు. ఎన్నికల్లో ఓటు వేశారు. 70 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారు. పవన్ సైతం కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం తో పాటు నాలుగు కీలక మంత్రిత్వ శాఖలను సొంతం చేసుకున్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో అడుగుపెట్టిన పవన్ మూడు రోజులపాటు క్షణం తీరిక లేకుండా గడిపారు.అందులో భాగంగానేఇంటి స్థలాన్ని కొనుగోలు చేసి.. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుండడం విశేషం.పవన్ కొనుగోలు చేసిన ప్రాంతంలో ఎకరం స్థలం మార్కెట్ విలువ 15 లక్షల నుంచి 16 లక్షలు ఉంటుందని చర్చ జరుగుతోంది. అయితే దీనితోపాటు జనసేన నేతలు మరో 10 ఎకరాల తోటలు కొనేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. రెండు ఎకరాల స్థలంలో క్యాంప్ ఆఫీస్, మిగిలిన స్థలంలో ఇల్లు కట్టుకోవాలని పవన్ భావిస్తున్నట్లు సమాచారం.

# స్క్రూట్నీ తర్వాతే చేరికలు..

## కమలం ఆచి తూచి అడుగులు

విజయవాడ, జూలై 5,ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇతర పార్టీల నుండి చేరికలు పైన భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది. ఎన్నికల ముందు అన్ని పార్టీలో భారీ ఎత్తున చేరికలు జరిగిన విషయం తెలిసింది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు ఆ లెక్కలు మారాయి. గతంలో మాదిరి ఎవర్ని పడితే వారిని ఇష్టానుసారంగా జాయిన్ చేసుకునేందుకు బీజేపీ సిద్ధంగా లేదు. ఇకపై జాయిన్ అయ్యే వారి విషయంలో స్క్రూట్నీ చేయనుంది. ఇందుకు సంబంధించి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో కమిటీలు వేసేందుకు సిద్ధమవుతుంది ఏపీ బీజేపీ.రాజకీయాల్లో ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలోకి చేరికలు సర్వసాధారణం. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత పార్టీ ఫిరాయింపులు, చేరికలు జరుగుతుంటాయి. వ్యక్తుల బట్టి, నియోజక వర్గం బట్టి ఈ చేరికల్లో ప్రాధాన్యత ఉంటుంది. చిన్న చితక లీడర్ల జాయినింగ్ విషయాన్ని పార్టీలు పెద్దగా పట్టించుకోకున్నా, బడా లీడర్లు కండువా మార్చుకుంటున్నప్పుడు మాత్రం తప్పకుండా దృష్టి పెడతారు. ఇక రాబోయే రోజులు ఇది మరింత కఠిన తరం కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కూటమిలో ఉన్న నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి కాషాయ కండువా కప్పుకునే వారి విషయంలో కీలకంగా వ్యవహరించాలని రాష్ట్ర నాయకత్వం భావిస్తోందట. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు కొత్త ప్రభుత్వంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. అందులో భాగంగానే ప్రజాప్రతినిధులు అధికార భాగస్వామ్యంలో ఉన్న పార్టీలో చేరి వారిని వారు రక్షించుకునే ప్రయత్నాలు చేస్తారు. ఇక గత ఐదేళ్ల ఏపీ రాజకీయాలు దేశంలోనే సంచలనంగా మారాయి. టీడీపీ, వైసీపీ మధ్య రాజకీయ రణరంగం నడిచింది. ఇందులో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించగా, బీజేపీ పొత్తుతో తిరుగులేని విధంగా ఏపిలో ఎన్డీయే కుటమి ప్రభంజనాన్ని సృష్టించింది. దాంతో ఇప్పుడు కొంతమంది ప్రజాప్రతినిధుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసకండను సృష్టించిందంటూ మండిపడుతున్న కూటమి నేతలు, రాబోయే రోజుల్లో మాజీ ప్రజా ప్రతినిధు పై ఏ రకంగా వ్యవహరిస్తుందని అందర్నీ హడలెత్తిస్తోంది. దాంతో ఎవరికి వారు కూటమి ప్రభుత్వంలో జాయిన్ అయ్యేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. ఇలాంటి వారిపై దృష్టి పెట్టిన బీజేపీ కూటమిలో ఉన్న టీడీపీ, జనసేనకు మధ్య ఎలాంటి సమన్వయ లోపం రాకుండా అతి తూచి వ్యవహరిస్తోంది. భవిష్యత్తులో కలిసి పరస్పర సహకారంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయాలు తీసుకుంటుందట. గతంలో ఈ రెండు పార్టీలో ఉండి వైసీపీలోకి వెళ్లి, తిరిగి మళ్ళీ కూటమి ప్రభుత్వంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న వారు గానీ, వైసీపీ నుంచి బీజేపీలోకి వచ్చేవాళ్ళు ఇలా ఎవరినైనా సరే ఇకపై స్క్రూట్నీ చేయనున్నారట. గతంలో వీరిపైన ఉన్న ఆరోపణలు ఏంటి..? ఎందుకని ఇప్పుడు పార్టీ మారుతున్నారు లాంటి అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే వారిని పార్టీలో జాయిన్ చేసుకోవాలో వొద్దో ఒక నిర్ణయానికి రానున్నారట.గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడి, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల విచారణల నుండి బయటపడడానికి ప్రస్తుత ప్రభుత్వంలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారా లేక ఇతర కారణాలు ఏమైనా





ఉన్నాయా అనే అంశాలతో పాటు వారిని జాయిన్ చేసుకోవడం వల్ల కూటమిలో ఉన్న పార్టీలకు ఇబ్బంది కలగకుండా నిర్ణయం తీసుకోనున్నారట. వేసిన కమిటీల ప్రకారం చిన్న లీడర్ల అయితే మండల స్థాయి కమిటీలు జిల్లా స్థాయి చర్చించి నిర్ణయాలు తీసుకుంటాయట. ఒకవేళ పెద్ద లీడర్ అయితే రాష్ట్ర స్థాయి కమిటీలు ఆ జాయినింగ్ కు సంబంధించి పూర్తి స్క్రూట్నీ చేసిన తర్వాత కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది లేకుండా ఉండేటట్లయితేనే బీజేపీ కండువా కప్పుకునేందుకు ఒప్పుకుంటుందట. దీనికి సంబంధించి త్వరలోనే కమిటీ వేసేందుకు సిద్ధం అవుతుంది ఏపీ బీజేపీ. దాంతో రాబోయే రోజుల్లో కాషాయ కండువా కప్పుకోవాలంటే స్క్రూట్నీ తప్పనిసరట..!

# సకాలంలో విద్యుత్ బిల్లులు తీయాలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 5 విద్యుత్ మీటర్ రీడింగ్ సకాలంలో సిబ్బంది తీయకపోతే కన్స్యూమర్ కోర్టును ఆశ్రయిస్తామని నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూవిద్యుత్ శాఖ ఉద్యోగులు 30రోజులకు బిల్ తీయాలి. కానీ 30 రోజుల తరువాత 31 నుండి 40 రోజులవరకు బిల్లులు కొట్టి ఇస్తున్నారు. 100 యూనిట్స్ స్లాబ్ వరకు యూనిట్ కి 3.60 రూపాయలు. (ఒక్కొక్క యూనిట్ కాస్ట్.). 2 రోజులు లేట్ చేయడం వల్ల 2 రోజులలో 6 యూనిట్స్ తో కలిపి 106 యూనిట్స్ వొచ్చింది. అంటే అప్పుడు 101 యూనిట్స్ దాటితే పర్ యూనిట్ ధర 6.90 రూపాయలు. నేను ఇప్పుడు అనవసరంగా 6.90 రూపాయల లెక్క ప్రకారం కట్టాలి. అప్పుడు 101ఖ 6.90 = 690 కట్టవలసి వస్తుంది. 100 యూనిట్స్ కు 390/-, తేడా 690-390=300 అదనం. ఇది నా ఒక్కడికి జరుగుతున్నది కాదు. ఏ ఈ, డి ఈ, మరియు ఎస్ సి, లెవెల్లో వస్తున్న అదేశాలనుసరంగా బిల్లింగ్ ఇలా లేట్ గా తీసి అదనంగా డబ్బులు కట్టేలా చేస్తున్నారు, ఈ మోసం ప్రతి నెల జరుగుతుంది. ఐనా మనం బిల్లులు కడుతున్నాం, ఇకనైనా ఇలాంటి మోసాలని అరికట్టకపోతే కన్స్యూమర్ కోర్టుకు వెళ్తామని ఆయన అన్నారు.

## అభివృద్ధి సంక్షేమం కోసం సమాలోచన మంత్రి ఫరూఖ్ బొజ్జ ధశరథ రామిరెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 05 - శుక్రవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఇంటికి రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమశాఖామంత్రిఎన్ఎండీ ఫరూఖ్ వచ్చారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో తన విజయానికి సహకరించినందుకు బొజ్జా దశరథరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత వైసిపి ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ భవిష్యత్తులో చేపట్టవలసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఇరువురు నేతలు సమాలోచనలు చేసారు. ఈ భేటీలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం.. శుభ్రతాదినం

### డాక్టర్ అంకిరెడ్డి అసిస్టెంట్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 05- దోమల లార్వాను నిర్మూలించేందుకు ప్రజలు తప్పనిసరిగా ప్రతి శుక్రవారం శుభ్రతాదినం (డ్రై డే)గా పాటించాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి అన్నారు. నంద్యాల పట్టణంలో పలు వార్డుల్లో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు ఏఎన్ఎంలు. ఆశా వర్కర్ల నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు . లార్వా ఉత్పత్తికి కారణమయ్యే వాడకపునీరు, నిల్వనీటిని ఎప్పటికప్పుడు పారబోయడంతో పాటు, పాత్రలు, టైర్లు, కొబ్బరిబొండాలు, పూలతొట్లు, పనికిరాని సామగ్రి లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## బీళ్లవుతున్నా పట్టించుకోరా?

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 05-కొందరు అధికారుల తప్పిదం వల్ల ఆలయాల భూములు వేలం పాటలకు నోచుకోక బీళ్లవుతున్నాయి. రైతులు అడిగిన ప్రశ్నలకు తగిన బిల్లులు.. లెక్కలు చూపించలేక అధికారులు వేలా లను వాయిదా వేస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సమయం కావడంతో తొలకరి వర్షాలకు మాన్యం భూములన్నీ బీళ్లవుతున్నా దేవదాయ శాఖ అధికా రులు పట్టించుకోవడం లేదు. ఆర్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి.. శ్రీరాముల దేవస్థానం. ఆంజనేయ స్వామి. శివాలయం. పలు ఆలయాలకు చెందిన 90 ఎకరాలు, వేలానికి నోచుకోలేదు. ఇందుకు కారణం కౌలు వేలంలో లక్షలు తేడా రావడంతో వాటికి లెక్కలుచూపాలని రైతులు వేలం పాటలను అడ్డుకున్నారు. వాటికి సంబంధించిన లెక్కల్లో తేడాలుండటంతో అధికారులను రైతులు నిలదీయడంతో వేలాలు వేయకుండా నిలిపి వేశారు. దీంతో మాన్యం భూములు బీడుగా మారుతున్నాయి.



# మీకు నేనున్నా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

### నందికొట్కూరు మున్సిపాలిటీలో వైసిపికి భారీ షాక్ మున్సిపాలిటీ టిడిపి హస్తగతం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 05-ఎవరి బెదిరింపులకు భయపడవద్దు , అందరం కలిసికట్టుగా పేదల అభ్యున్నతికి పనిచేద్దాం, నేను మీకు అండగా ఉంటా అంటూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి ఇంటిలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో పాటు 18 మంది వైసీపీ కౌన్సిలర్లు, ఇద్దరు కో - అప్షన్ సభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వైసీపీని, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్బంగా బైరెడ్డి మాట్లాడుతూ వైసీపీని వీడి టీడీపీలో చేరిన మున్సిపల్ చైర్మన్ తో పాటు 18 మంది కౌన్సిలర్లు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు , తాను మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అందరం కలిసికట్టుగా పేదరిక నిర్మూలనకు కృషి చేద్దామని, నందికొట్కూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామన్నారు. చుట్టూ ప్రక్కన గ్రామాల ప్రజలు బిడ్డల చదువులకోసం, వ్యాపారాల కోసం, జీవనోపాధి కోసం నందికొట్కూరుకు రావడంతో జనాభా పెరిగిందని, జనాభా పెరుగుదలకు అనుగుణంగా మున్సిపాలిటీలో వసతులు కూడా పెరగాల్చిన అవసరం ఉందని బైరెడ్డి వివరించారు. తాను రెండు సార్లు నందికొట్కూరు ఎమ్మెల్యేగా పనిచేయడం, ఆ సమయంలో తాను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్దే నేటికీ మీ ముందు కనపడుతుందని, మా కుటుంబం కూడా రాజకీయంగా మీ ముందు ఉన్నామంటే తాను చేసిన అభివృద్ధి కారణం అని గుర్తు చేసుకున్నారు. నంద్యాల ఎంపీ గా తన కూతురు డాక్టర్ . బైరెడ్డి శబరి విజయం సాధించేందుకు అందరూ కృషి చేశారని, ఎంపీ శబరి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిధులు ఎక్కువ సాధించి నందికొట్కూరు నియోజకవర్గం, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేద్దాం అని బైరెడ్డి అన్నారు. నందికొట్కూరు మునిసిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి తో పాటు వైసీపీ కౌన్సిలర్లు ప్రశాంతి, చిన్నరాజు, కృష్ణ, జయమ్మ, షేక్ నాయబ్, కరిష్మా, సి. లక్ష్మిదేవి, రూపాదేవి, విజయలక్ష్మి, ప్రసాద్, శాంతకుమారి, కృష్ణవేణి, అబ్దుల్ రవూఫ్, ఎం. లక్ష్మిదేవి, సురేష్, చాంద్ బాషా, సమీరాబాను, రాధిక, గఫార్, సుశీల భాగ్యమ్మలు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు, వీరికి టీడీపీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని బైరెడ్డి హామీ ఇచ్చారు.

# ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత

### సంకల్ప 100 రోజుల అవగాహన సదస్సు అంగన్వాడి కార్యకర్తలతో సిడిపిఓ సమావేశం





ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 05 విభారె న్యూస్ :-ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత అని ఆళ్లగడ్డ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని తేజేశ్వరి అన్నారు శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని బాలసదన్ లో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆళ్లగడ్డ, చాగలమర్రి, సిరివెళ్ల, రుద్రవరం, దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలపరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్ప 100 రోజుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని తేజేశ్వరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంకల్ప 100 రోజుల స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రాంను గత రెండు రోజులుగా చేపట్టినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా చట్టాలపై అవగాహన కల్పించడం లైంగిక వేధింపులు ఫోక్సో చట్టం బాలికల అక్రమ రవాణా ఆడపిల్లలు పుట్టినప్పటి నుండి పెరుగుతున్న వరకు వాళ్లపై జరుగుతున్న వివక్షత, లింగ వివక్ష, బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యుక్త వయస్సు బాలికలకు పౌష్టికాహారం, రుతుస్రావ సమయంలో యుక్త వయస్సు బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిశుభ్రత, అపోహాలపై అవగాహన తదితర అంశాలపై ఉద్దేశించి అంగన్వాడీ కార్యకర్తలకు సంకల్ప 100 రోజుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ భేటీ బచావో, బేటి పడావో అనే నినాదాన్ని గుర్తు చేస్తూ ఆడపిల్లలు పుట్టినప్పటి నుండి రక్షణ కల్పించాలని, అందరూ ఆడపిల్లలను చదివించాలన్నారు .బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని, ముఖ్యంగా గ్రామాలలో కొంతమంది పెద్దల సమక్షంలోనే కట్నకానుకుల కోసం అన్నీ మాట్లాడుకుని మరీ బాల్యవివాహాలు జరిపిస్తుండటం బాధాకరమన్నారు. అంగన్వాడి కార్యకర్తలు గ్రామాలలో బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , లైంగిక వేధింపులు తదితర అంశాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల వల్ల అమ్మాయి అబ్బాయి జీవితాలు నాశనం అవుతాయి అన్నారు అలాగే బాలల హక్కులను పిల్లల తల్లిదండ్రులు వారి సంరక్షకులు బాలికల పట్ల ఎలాంటి లింగ వివక్ష లేకుండా సమానంగా చూసే విధంగా అంగన్వాడి కార్యకర్తలు గ్రామాలలో తల్లిదండ్రులకు, మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. తద్వారా బాల బాలికల హక్కులను కాపాడి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని ఈ సందర్భంగా వారు అంగన్వాడీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. బాలికల్లో ఆత్మస్థైర్యం కలిగించటం మనందరి బాధ్యత అన్నారు. బాలిక చట్టాలు వాటి అమలు తదితర అంశాలను వివరించారు. అలాగే అంగన్వాడి కార్యకర్తలు గ్రామాలలో తల్లుల సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అంగన్వాడి హెల్పర్స్ తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని లేనిచో కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రతి ఒక్క అంగన్వాడి కేంద్రం తెరిచి ఉంచాలన్నారు ఆయా, కార్యకర్తలు ఇద్దరు యూనిఫాంలో ఉండాలన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు ఫుడ్ పెట్టి తొమ్మిది నుంచి పది గంటల్లోపు కోడిగుడ్లు ఇవ్వాలన్నారు. మధ్యాహ్నం పిల్లలకు భోజనం అందించి మూడు నుంచి నాలుగు గంటల లోపు పాలు వేడి చేసి తాపించాలన్నారు. అలాగే కేంద్రాల్లో నమోదు పుస్తకం ప్రకారం స్టాక్ అన్నీ కూడా సక్రమంగా ఉండాలన్నారు టి హెచ్ ఆర్ తల్లులకు స్టాక్ వచ్చిన వెంటనే వస్తువులు పంపిణీ చేయాలన్నారు కేంద్రం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లు దస్తగిరమ్మ సుశీలమ్మ సువర్ణ, దీప్తి ప్రభాకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మామూళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు... ఎస్ ఎఫ్ ఐ




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 5 విద్యను వ్యాపారంగా మార్చినవిద్యాసంస్థలకుకొమ్ముకాస్తూమామూళ్ల మత్తులో మునిగిపోయిన విద్యాశాఖ అధికారులు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ప్రభుత్వా నిబంధనలు తుంగలో తొక్కి దోపిడీకి పాల్పడుతుంటే విద్యాశాఖ అధికారులు కనీసం ఒక్క కార్పొరేట్ పాఠశాలలు అయినా తనిఖీ చేశారా అని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జే అశోక్ ప్రశ్నించారు శుక్రవారంస్థానికకార్యాలయంలోఏర్పాటుచేసినవిలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులనుంచిఫీజులరూపంలోవేలరూపాయలు దోచుకుంటున్నాయని అంతేకాకుండా పాఠశాలలను బుక్ స్టాల్స్ గా బట్టల షాపులు గా తయారుచేసి తమ పాఠశాలలోని బుక్స్ కానీ యూనిఫామ్స్ కొనాలని నిబంధనలు పెడుతూ వేల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్న వాటిని అరికట్టి కట్టడి చేయవలసిన జిల్లా,మండల విద్యాశాఖధికారుల నిర్లక్ష్యానికిప్రత్యేకనిదర్శనంకళ్ళకట్టినట్టుకనబడుతుందని వారన్నారు కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజులు దాహానికి కరువు జిల్లాలో తల్లిదండ్రులు కన్నీటి వేతలు కరువు జిల్లాలో వర్షం ప్రారంభమైన వెంటనే పొలాల్లో విత్తనం వేయడం కోసం జిల్లా రైతులు ఎంత తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టారో అందరికీ తెలుసు ఇంట్లో బంగారు తాకట్టు పెట్టి కొంత తనకి జీవనాధారమైన పొలం కోసం ఖర్చు పెట్టి మరికొంత పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలని ఉద్దేశంతో పిల్లలు బాగా చదువుకోవాలని ఉద్దేశంతో కార్పొరేట్ విద్యాసంస్థల్లో జాయిన్ చేస్తే విద్యా సంవత్సరంలో మొదటి విడతగా వెంటనే 50% ఫీజు కడితేనే లోపలికి అనుమతి ఇస్తామని చెబుతూ విద్యార్థితో తల్లిదండ్రుల నుంచి కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు జలగల్ల పట్టిపీడిస్తున్నాయి పాఠశాలలో కళాశాలలో ఎక్కడ ఫీజులు పట్టిక ఉంచుకోకుండా పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ విద్యార్థుల నుంచి 50 శాతం ఫీజు కట్టాలని బలవంతం పెడుతున్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు నుంచి మేలుకోవాలని గుర్తింపు లేని పాంశాల కళాశాలను రద్దు చేయాలి ప్రతి పాఠశాలలో కళాశాలలో ఫీజులు పట్టిక ఉంచాలి ఫీజు విడతలవారీగా కట్టించుకోవాలి పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు విక్రయిస్తున్న విద్యాసంస్థల పై జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి ఆయా ప్రాంతాల్లో వీధి కి ఒకటి చొప్పున తమ బ్రాంచ్ పేరు మీదనే అనుమతి లేకుండా మరో బ్రాంచ్ లు ఏర్పాటు చేసుకోవడం ప్రైవేట్ విద్యాసంస్థలకు ఆనవాయితీగా మారింది.

## కరెంటు షాక్ తో లైన్‌మెన్ మృతి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 05 - నంద్యాల జిల్లా శిరివెళ్ళమండలం లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సమీపంలో శుక్రవారం కరెంటు షాక్ తో విద్యుత్ లైన్ మైన్ జాకీర్ మృతిచెందాడు .విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగలడంతో అచేతనంగా మారి స్పాట్ లోనే జాకీర్ మృతిచెందాడు. మృతి చెందిన లైన్ మెన్ శిరివెళ్ళ నివాసి జాకీర్ గా ( 35 ) గుర్తింపు. శిరివెళ్ళ కు చెందిన జాకీర్ కు భార్య. కుమారుడు ఉన్నారు. మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డోన్ భాష్యం స్కూల్ సీజ్....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 5 డోన్ పట్టణంలో ప్రభుత్వం వారిచే పూర్తి అనుమతులు లేనటువంటి భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ను ఎంఈఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారంసీజ్ చేయడం జరిగిందని ఎన్ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులుతెలుగువిజయ్‌కుమార్,షేక్‌షాహిద్, మధు తెలిపారు. అనంతరంవారుమాట్లాడుతూ నిర్మాణ దశ పూర్తి కానటువంటి భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వారికి ఎటువంటి పరిమిషన్లు లేకపోయినా వేలకు వేల రూపాయలు దోచుకుంటున్నటువంటి భాష్యం స్కూల్ పై గత కొన్ని రోజులుగా ఎన్ ఎస్ యు ఐ అలుపెరుగని పోరాటాలు చేస్తూ భాష్యం స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలంటూ చేసినటువంటి పోరాటాలకు ఫలితంగా నేడు నంద్యాల జిల్లా డిఈఓ స్పందించి ఎంఈఓ కి సమాచారం భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ను అన్ని క్లాస్ రూములను సీజ్ చేయించడం జరిగింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190